క్లుప్తంగా

బండ్లమ్మకు ప్రత్యేక పూజలు



చందోలు(పిట్టలవానిపాలెం): చందోలులో వేంచేసిన బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి ఆలయంలో ఫాల్గుణ మాసం మూడో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు జరిపించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మాఘమాసం ఆదివారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ఆలయంలో ఈనెల 21న అమావాస్య హోమం నిర్వహించనున్నట్లు ఈఓ నరసింహమూర్తి తెలిపారు.

'కనిపెంచే' దైవాలు



రేపల్లె రూరల్: తల్లిదండ్రులు దైవసమానులని ప్రిన్సిపాల్ ఈమని వెంకట గిరికుమారి చెప్పారు. ప్రభుత్వ ఆదేశానుసారం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన తల్లిదండ్రుల దీవెన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రుల ప్రేమ స్వచ్ఛమైనదని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రక్కు ఢీకొని మోటార్‌సైక్లిస్టు మృతి



పినగాల విమల్‌రాజు (ఫైల్)

భట్టిప్రోలు: ట్రాక్టర్ ట్రక్కు తగిలి తీవ్రంగా గాయపడిన ఓ ద్విచక్ర వాహనదారుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. భట్టిప్రోలు ఎస్‌ఐ వై.సురేష్ కథనం ప్రకారం అద్దేపల్లి ఇందిరా కాలనీకి చెందిన పినగాల విమల్‌రాజు(20) తాపీ పని చేస్తుంటాడు. ఆదివారం చావలి బస్టాండ్ వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108లో తెనాలి ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. విమల్‌రాజు తండ్రి ఆనందరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అపూర్వ సమ్మేళనం



రేపల్లె రూరల్: పట్టణంలోని అనగాని భగవంతరావు డిగ్రీ కళాశాలలో 1979–82 సంవత్సరాలలో బీకాం చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలిశారు. అప్పటి ప్రిన్సిపాల్ శర్మ దంపతులను ఘనంగా సత్కరించారు. చదువుకున్న రోజుల్లో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని పులకించిపోయారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తమాసు సాయిబాబు, తూనుగుంట్ల సాయిబాబు, వెంకటేశ్వరరావు, శంకరరావు, సీహెచ్ ఆంజనేయులు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం



భట్టిప్రోలు: భట్టిప్రోలు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని టీఎంరావు హైస్కూల్‌లో 1984–1985 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు నిర్ణయించారు. వారు ఆదివారం హైస్కూల్‌లో ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 60 మంది విద్యార్థులు హైస్కూల్లో కలిసి సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమతోపాటు చదువుకున్న రామచంద్రుల లలితా మహాలక్ష్మి సూపరింటెండెంట్ స్థాయి నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా ఆమెను సన్మానించారు.

జన జయధ్వానం

- ప్రజల కోసం స్థాపించిన పార్టీ వైఎస్సార్ సీపీ
- అట్టహాసంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- సంక్షేమ జెండా ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు



రేపల్లెలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు



భవనంవారిపాలెంలో కేక్ కట్ చేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి



కర్లపాలెంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోన రఘుపతి, చల్లా రామయ్య



ఖాజీపాలెం శివారు గడ్డంవారిపాలెంలో..



బాపట్లలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన రఘుపతి



నిజాంపట్నంలో..



చెరుకుపల్లిలో కేక్ కట్ చేస్తున్న మోపిదేవి



వేమూరు బస్టాండ్ సెంటరులో..



అమర్తలూరు సెంటరులో..



చుండూరులో..



కొల్లూరులో..



భట్టిప్రోలులో..

పిట్టలవానిపాలెం/వేమూరు/కొల్లూరు/భట్టిప్రోలు/రేపల్లె/నిజాంపట్నం/కర్లపాలెం/బాపట్ల/చెరుకుపల్లి/నగరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఊరూవాడా సంక్షేమ జెండా రెపరెపలాడింది. పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. తొలుత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి పంచారు. ప్రజల కోసం స్థాపించిన పార్టీ వైఎస్సార్ సీపీ అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్‌బాజి, ఎంపీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సింధు, వైఎస్సార్ సీపీ నాయకులు కోటిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చిరసాని నారపరెడ్డి, మండలపరిషత్ ఉపాధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ వాలి శివారెడ్డి, కర్లపాలెం మండల కన్వీనర్ డి.సీతారామిరెడ్డి, బాపట్ల రూరల్ మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, మండే విజయ్‌కుమార్, లోకేష్‌రెడ్డి, మునీర్, శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు జి.విజయ్, బొలగాని సుబ్బారావు, చేబ్రోలు రవికుమార్, కుంతం ప్రసన్న, చల్లాపల్లి విజయరాజు, కాగిత యోహాను, గుమ్మడి సీతయ్య, దోమ తిరుమలరెడ్డి, సర్పంచ్‌లు మంతెన గంగరాజు, బడుగు మాధవి తదితరులు పాల్గొన్నారు.

- ఖాజీపాలెం శివారు గడ్డంవారిపాలెంలో వైస్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, భవనంవారిపాలెం శివారు చోడిపాలెంలో బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, బండ్లమ్మ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.
- వేమూరు బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- అమర్తలూరు, చుండూరు మండలాల్లోనూ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. కార్యక్రమాల్లో కోగంటి లవ కుమార్, కో–ఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, వేమూరి జక్రయ్య, దాసరి ముత్తయ్య, మాజీ ఎంపీపీ బొల్లిశెట్టి ప్రభాకరరావు, గుమ్మడి సురేష్, వేమూరి షారాబంది, బలిజేపల్లి సాంబశివరావు, రాయపూడి శ్రీనివాసరరావు, అమర్తలూరు మండలం ఎంపీపీ రావర్ల నరేంద్ర, యలవర్తి సురేష్, షేక్ హుస్సేన్, చదలవాడ రమేష్, అరమండ సంజీవరావు, దోవా రవీంద్ర, పోతర్లంక సురేష్, మండల కోటేశ్వరరావు, చుండూరు ఎంపీపీ జాలాది రూబేను, పార్టీ మండల అధ్యక్షులు గాదె శివరామ కృష్ణ రెడ్డి, చుండూరు, అంబేడ్కర్ నగర్ గ్రామ సర్పంచ్‌లు వుయ్యూరి అప్పిరెడ్డి, విజయభాస్కర్, వంది పాటి ఏసు, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, అమర్తలూరు ప్రవీణ్, ఉప సర్పంచ్ విప్పల వెంకటరామిరెడ్డి, సాంబరెడ్డి, కొండముది ప్రసాద్ పాల్గొన్నారు.
- కొల్లూరు పోలీసుస్టేషన్ సమీపంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు బావిరెడ్డి వెంకట్రామయ్య, పార్టీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కట్టుపల్లి సోమయ్య, కూచిపూడి మోషె, ఘంటా శివరంగారావు, చిలక ప్రకాశం, ఆళ్ళమూడి మధు, నర్రా బుల్లిబాబు, ఉప్పు శ్రీనివాసరావు, ఈమని శంకర్, కొల్లూరు శ్రీనివాసరావు, యడ్ల పెద్ద బాబు, మారౌతు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.
- భట్టిప్రోలు మండలంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రైల్వేగేట్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, సర్పంచులు దారా రవి కిరణ్మయి, మేరుగ రంగారావు, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, సూరేపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ గోవర్ధనగిరి చినబుజ్జి, ఎంపీటీసీ సభ్యులు దారావత్ కుమారిభాయి, కొతరపు పద్మావతి, దున్నా తిరుపతిబాబు, నీలా సాంబమ్మ, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల గిరిధర్, పీజీ అరుణ్‌శాస్త్రి, బుస్సా రాజారత్నం, వేల్పూరి బాల సుబ్రహ్మణ్యం, మోర్ల కోటేశ్వరరావు, కొనకాల శ్రీనివాసరావు, దారా చెన్నయ్య, గోలి శ్రీనివాసరావు, జంపని వెంకటేశ్వరరావు, పెరికల శ్యామ్, అబ్దుల్ కరీమ్, కుక్కల వెంకట్రామయ్య, గద్దె కిషోర్, మల్లోలు నాగబాబు, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజి తదితరులు పాల్గొన్నారు.
- అద్దేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు తలకొల యలమంద, దాసరి శేషయ్య, కనుమూరి శ్రీనివాసరావు, బూసి నాంచారయ్య పాల్గొన్నారు. పల్లెకోన, సూరేపల్లి, ఐలవరం, వెల్లటూరుల్లోనూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరిగాయి.
- నిజాంపట్నంలో ఎంపీ మోపిదేవి సోదరుడు మోపిదేవి హరనాథబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, కన్నా శ్రీనివాసరావు, మార్కండేయులు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని వైఎస్సార్ మార్కెట్ వద్ద ఆదివారం వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాపట్ల జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చల్లా రామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోన దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు జరిగాయి. కార్యక్రమాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందర బోయిన సుబ్బారావు, సర్పంచ్‌లు అక్కల శ్రీనివాసరెడ్డి, పిట్టు నాగాంజనేయరెడ్డి, ఎంపీటీసీ ఎస్‌కే ఆసిఫ్ అలీ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అమీర్‌బేగ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆట్ల నాగేశ్వర రెడ్డి, యల్లావుల ఏడుకొండలు, మరకా పెద వెంకటేశ్వర్లు, కారంకి ప్రసాద్, చీరాల సత్యనారాయణరెడ్డి, గొర్ల సుబ్బారావు, గొర్రెముచ్చు మీరయ్య, కేసన భావన్నారాయణ, ఆట్ల పెదశ్రీనివాసరెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, షేక్ ఇమ్రాన్, తోట వెంకటరమణ, లక్ష్మారెడ్డి, పోతురాజు వెంకటేశ్వరమ్మ, కాగిత మహేష్, బెనర్జి, తాతపూడి మనోహర్, షంషీర్ పాల్గొన్నారు.
- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోన నివాసం నుంచి ద్విచక్రవాహనాలతో భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం అభిమానుల మధ్య వేడుకలు నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, సోముల రాజశేఖర్‌రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, నర్రా వెంకట్రావు, నర్రావుల వెంకట్రావు, కాగిత యజ్రయ్య, అక్కిరెడ్డి, బుల్లిరెడ్డి, మార్పు సుందరరావు, నన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.
- చెరుకుపల్లిలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- నగరంలో జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లోనూ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యులు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో సువర్ణాధ్యాయం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు

రేపల్లె వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మోపిదేవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారని, దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ సుభానీ, ఏపీ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహ్మద్ ఖుద్దూష్, ఏపీ స్టేట్ హ్యాండీకాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చిత్రాల ఓబేదు, రేపల్లె చేనేత సొసైటీ అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు, నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, ఐనాల సాంబశివరావు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలి

- మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున విజ్ఞప్తి
- అక్కివారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం




గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాగార్జున

అక్కివారిపాలెం(భట్టిప్రోలు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున కోరారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని అక్కివారిపాలెంలో ఆదివారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.97 లక్షలతో అక్కివారిపాలెంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, వీధి లైట్ల శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఆడపడుచుల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారని, తిరిగి మరొక్కసారి ఆయనను దీవించాలని మహిళలను కోరారు. దేవస్థాన భూములు సాగు చేసుకుంటున్న తమకు శాశ్వత పట్టాలు ఇప్పించాలని, డొంక రోడ్లు అభివృద్ధి చేయాలని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పంటలు పూర్తి కాగానే భూములను సర్వే చేయిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలా ఉషారాణి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, ఉప సర్పంచ్ కొర్ల మాధవ, సూరేపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ గోవర్ధనగిరి చినబుజ్జి, గ్రామ పార్టీ కన్వీనర్ కొనకాల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు నీలా రమేష్, దావూరి నాగమల్లేశ్వరరావు, బేతాళ సురేష్, గేరా సురేష్, బుస్సా కిరణ్, నీలా సతీష్, నీలా నాగరాజు, జంపని వెంకటేశ్వరరావు, బుస్సా రాజారత్నం, కంఠమనేని హరిప్రసాద్, దాసరి ఏసుపాదం, బేతాళ దేవపాల్, బుస్సా శరత్‌బాబు, నలిగల పోతురాజు, నీలా బాబు రావు, గొర్రెముచ్చు హయ్యర్‌పాల్, మేరుగ సుబ్బారావు, దాసరి రాహూల్, నీలా జ్యోతి, జి.మణికుమార్, బేతాళ రంగారావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి
- చందోలులో గడప గడపకు మన ప్రభుత్వం
- ఎమ్మెల్యేకు అడుగడుగునా ఘన స్వాగతం



పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన

పిట్టలవానిపాలెం: పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి చెప్పారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రజలతో మమేకమయ్యారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను అందించారు. మూడేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి వివరించారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ ఇంతగా ఆర్థిక లబ్ధి చేకూరలేదని ప్రజలు కోనకు వివరించారు. సంక్షేమ పాలనపై ఆనందం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరీదేవి విజయకుమారి, మునీర్, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీ షేక్ బాజి, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అహ్మద్ హుస్సేన్, గ్రామ పార్టీ అధ్యక్షులు అమీర్ జానీ, బాపట్ల ఏఎంసీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలాశ్రీనివాసరెడ్డి, బాపట్ల ఏఎంసీ డైరెక్టర్ కనికిచర్ల వెంకటప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, ఎంపీటీసీ సభ్యులు కరీమున్నీసా, చల్లాపల్లి విజయరాజు, గ్రామ ఉపసర్పంచ్ చేబ్రోలు వీరయ్య, గోవతోటి విజయ్, పార్టీ రాష్ట్ర నాయకులు మండే విజయ్‌కుమార్, చేబ్రోలు రవికుమార్, బడుగు ప్రకాశరావు, మత్స్యశాఖ డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి, దబ్బకూటి మాధవరావు, బడుగు ప్రకాశరావు, వాలి శివారెడ్డి, కూసంపూడి దేవేంద్రరాజు, కోటిరెడ్డి, కుంతం ప్రసన్నరాజు, యేహాను, గుమ్మడి సీతయ్య, ఎంపీడీఓ కొల్లిపర పద్మజ, గ్రామ కార్యదర్శి శేషగిరారావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు: భట్టిప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెల్లటూరులో సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తునట్లు ఇన్‌చార్జ్ ఏఈ పి.ఏడుకొండలు ఆదివారం తెలిపారు విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా కరెంట్ సరఫరా ఉండదని వివరించారు. ప్రజలు గమనించాలని సూచించారు.

ప్రజల చెంతకే పాలన

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు



చెరుకుపల్లిలో మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణారావు

చెరుకుపల్లి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమష్టిగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చెప్పారు. చెరుకుపల్లిలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన మా నమ్మకం నీవే జగనన్న మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలను ప్రజలకు అందించటంలో కీలక పాత్ర పోషించాలన్నారు. జగనన్న పాలనపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గృహసారథులు, వలంటీర్లు రోజూ 10 నుంచి 15 గృహాలను సందర్శించి ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల బాధ్యతల గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ పైనం ఏడుకొండలు రెడ్డి, బాపట్ల జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చీరాల ప్రసాదరెడ్డి, నాయకులు కామినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో..

నగరం: వైఎస్సార్ సీపీని మరోమారు అధికారంలోకి తీసుకురావడానికి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చెప్పారు. నగరం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలనను ప్రజలకు మరింతగా వివరించి ప్రతి పథకాన్నీ అర్హులకు అందించే బాధ్యత మనందరిదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ నాగమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.